


**నకిలీ పత్తివిత్తనాల ముఠా అరెస్ట్**


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

మంగళవారం | 28 మే, 2024 | పేజీలు : 6


## నల్లగొండ జిల్లాలో 66.75 శాతం ఓటింగ్ నమోదు





**ప్రజాపక్షం/నల్లగొండ ప్రతినిధి :** నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎంఎల్‌సి ఉప ఎన్నిక పోలింగ్ నల్లగొండ జిల్లాలోని 6 అసెంబ్లీ నియోజకవర్గాలలో ప్రశాంతంగా కొనసాగింది. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 4 గంటల వరకు కొనసాగింది. ఓటు హక్కును వినియోగించుకునేందుకు పట్టభద్రులంతా పోలింగ్ కేంద్రాల్లో బారులు తీరారు. నల్లగొండ జిల్లాలో 97 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా 80,771 మంది ఓటర్లకు సాయంత్రం 4 గంటల వరకు 53,981 మంది పట్టభద్రులు ఓటు హక్కు వినియోగించుకోగా 66.75 శాతం ఓటింగ్ నమోదైంది. జిల్లా కేంద్రంలో పట్టభద్రుల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసు అధికారులు భారీ బందోబస్తు చేసి 144 సెక్షన్ అమలు చేశారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న జిల్లా కలెక్టర్లు



కలెక్టర్ ఎస్ వెంకట్రావ్



కలెక్టర్ దాసరి హరిచందన

## ఓటింగ్ సరళని పరిశీలించిన ఎమ్మెల్యే వీరేశం



**ప్రజాపక్షం/ రామన్నపేట :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్ సరళిని ఎమ్మెల్యే వేముల వీరేశం అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గంగుల వెంకటరాజిరెడ్డి, ఎంపీటీసీ మాదూరి జ్యోతి, ఎండి.రేహాన్, మాజీ సర్పంచ్ నర్సిరెడ్డి, జమీరొద్దిన్, సాల్వేరు లింగం, పున్నా జగన్మోహన్, రామిని రమేష్, సీపీఐ మండల కార్యదర్శి ఉట్కూరి నరసింహా, శివరాత్రి సమ్మయ్య, బాలగోని మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయం

### ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** రాష్ట్రంలో జరుగుతున్న నల్లగొండ, ఖమ్మం, వరంగల్, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయమని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ధీమా వ్యక్తం చేశారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలో జెడ్పిహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ సరళిని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నదే విజయం ఖాయమని, అత్యధిక మెజారిటీతో గెలవనున్నట్లు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఎలగల రాజయ్య, ప్రధాన కార్యదర్శి కొమ్మిరిశెట్టి నరసింహులు, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీలు కానుగంటి శ్రీనివాస్ యాదవ్, బోరెడ్డివనజ హనుమంత రెడ్డి, మోహన్ బాబు నాయక్, కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి, గడ్డమీది నిఖిల్, మహిపాల్ రెడ్డి, దొంకేన వెంకటేష్, జాగిల్లపురం సతీష్, నాగాయపల్లి శివరాములు, ఇంద్రపాల కృష్ణ, సముద్రాల వెంకటేష్, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటు వేసిన ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** యాదాద్రి భువనగిరి జిల్లా, తుర్కపల్లి మండలం మాదాపురం గ్రామంలో పుట్టి తనదైన శైలిలో జర్నలిజం, రాజకీయ రంగాల్లో ఎదుగుతూ ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికలో అభ్యర్థిగా నిలబడి ప్రజాక్షేత్రంలో పోరాడుతున్న తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్ సోమవారం నాడు తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో తన సతీమణి మమతతో కలిసి గ్రాడ్యుయేట్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యంలో సుస్థిర పాలన దిశగా అడుగులు వేయాలని కోరారు. ఆయన వెంట గ్రామస్థులు మండల వాసులు అధికసంఖ్యలో హాజరయ్యారు. పార్టీలను పక్కన పెడుదాం స్థానికుడు మనోడు మల్లన్నకు గెలిపిద్దాం అనే నినాదాన్ని మల్లన్న శ్రేయోభిలాషులు తెలిపారు.

# రిజర్వేషన్ల తగ్గింపుపై ప్రభుత్వం స్పందించాలి

**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** రాష్ట్రంలో జనాభా దామాషా ప్రకారం జీవో ఎంఎస్ నెం.33 ప్రకారం 2022లో అమలు పరిచిన గిరిజన 10శాతం రిజర్వేషన్ అమలుపై కొందరు గ్రూప్1 అభ్యర్థులు కోర్టుకు వెళ్లడంతో పాత రిజర్వేషన్ 6శాతం అమలు చేయాలని కోర్టు సూచించడాన్ని నిరసిస్తూ బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఆర్డీవో కార్యాలయంలో ఏవోకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ దశరద్‌నాయక్ మాట్లాడుతూ గిరిజన రిజర్వేషన్‌ను తగ్గించేందుకు కొందరు కుట్ర పన్నుతున్నారని, ప్రభుత్వం స్పందించి యదావిధిగా రిజర్వేషన్ అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ అమలు చేయడాన్ని వ్యతిరేకించడం తగదన్నారు. కోర్టు తీర్పుపై ప్రభుత్వం స్పందించి పది శాతం రిజర్వేషన్ అమలు అయ్యేలా ఉన్నత కోర్టులో దాఖలు చసి గిరిజనులకు న్యాయం చేయాలని సూచించారు. రిజర్వేష్లు తగ్గిస్తే విద్యా, ఉద్యోగ, రాజకీయరంగాల్లో తీవ్ర నష్టం వాటిల్లుతుందని చెప్పారు. రిజర్వేషన్ల తగ్గింపుపై ప్రభుత్వపరంగా చర్యలు తీసుకోకపోతే ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు మక్లనాయక్, జైత్రంనాయక్, సీతారాంనాయక్, బాలు, వెంకన్న, దాస్యనాయక్, సురేష్, వెంకన్న, శశిధర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## డబ్బులు తీసుకుని మాకే ఓటెయ్యాలి

**ప్రజాపక్షం/ మునుగోడు :** గ్రామంలోని పట్టభద్రులంతా 500 రూపాయలు తీసుకొని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేయాలని సోషల్ మీడియాలో వాయిస్ మెసేజ్ సోమవారం మండలంలో వైరల్ అయింది. మండల పరిధిలోని ఇప్పర్తి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు మన గ్రామంలో ఉన్న70 మంది పట్టభద్రులకె 500 రూపాయల చొప్పున డబ్బులు ఇస్తున్నామని ప్రతి ఒక్కరు వచ్చి డబ్బులు తీసుకొని బిఆర్ఎస్ అభ్యర్థికి ఓటు వేయాలని కోరుతూ వాట్సాప్ గ్రూప్ ద్వారా పట్టబదులకు వాయిస్ మెసేజ్ పంపారు. ఈ వాయిస్ మెసేజ్ మండలంలోని అన్ని రాజకీయ గ్రూపులలో చక్కర్లు కొట్టింది.

## అశోక్‌కుమార్‌పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి :** నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎంఎల్‌సి స్వతంత్ర అభ్యర్థి పాలకూరి అశోక్ కుమార్ గౌడ్ పై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం హేయమైన చర్య అని దాడి చేసిన వారిపై పోలీసులు తక్షణమే చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు చెర్కుపల్లి శాంతి కుమార్ డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడే విధంగా ఎన్నికలు ఉండాలని కాంగ్రెస్ నాయకులు పట్టభద్రులకు డబ్బులు పంచుతున్నారని ప్రశ్నించినందుకు తన మొబైల్ ఫోన్‌ను ధ్వంసం చేసి తన దాడి చేయడం సిగ్గు చేటు అన్నారు. ప్రజాపాలన అనే చెప్పుకునే ప్రభుత్వం ప్రజలకు రక్షణ లేకుండా దాడులకు పాల్పడుతున్నారని ఆయన వాపోయారు.

## మల్లన్న గెలుపు తథ్యం



**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** నల్లగొండఖమ్మంవరంగల్ పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్ధి తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయమని చౌటుప్పల్ సిపిఎం పట్టణ సహాయ కార్యదర్శి దండ అరుణ్‌కుమార్ అన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుకగా తీన్మార్ మల్లన్న పోరాడుతానే నమ్మకం గ్రాడ్యుయేట్స్‌కు ఉందని తెలిపారు. బడుగు బలహీన వర్గాల ప్రజలు మల్లన్న వైపే ఉన్నారని అన్నారు. చౌటుప్పల్ లో జరిగిన పోలింగ్ సరళిలో వామపక్షశ్రేణులు ప్రచారం చేశాయని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఓటు వేసి సిరా గుర్తును చూపుతూ గెలుపు సంకేతాన్ని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు తడక మోహన్, మండల కమిటీ సభ్యులు పల్లె మధుకృష్ణ, తదితరులు ఉన్నారు.

## పట్టభద్రులను ప్రలోభాలకు గురిచేస్తున్నారని ఆందోళన

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి :** ఎంఎల్‌సి ఉప ఎన్నికల సందర్భంగా నార్కట్ పల్లి లో పట్టభద్రులను ప్రలోభాలకు గురి చేస్తున్నారనే నెపంతో ఉద్రిక్తత చోటుచేసికుంది. వివరాల్లోకి వెళ్తే.. పట్టణంలోని ఫొంక్షన్ హాల్ లో ఓటర్లకు డబ్బులు పంచు తున్నారని అనుమానంతో ఎంఎల్‌సి స్వతంత్ర అభ్యర్థి పాలకూరి అశోక్ ఘటన స్థలానికి చేరుకొని వారిని ప్రశ్నించగా అశోక్ పై దాడి చేసి మొబైల్ ఫోన్ ను ధ్వంసం చేశారని స్థానిక పోలీస్ స్టేషన్ లోఅభ్యర్థి అశోక్ కుమార్ ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ పోలింగ్ స్టేషన్ ఎంపీపీస్ నార్కట్‌పల్లి నుండి 1 కి.మీ దూరంలో ఉన్న డోకూరి ఫంక్షన్ హాల్ వద్ద కొందరు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భోజన ఏర్పాట్లు చేస్తుండగా, పోలింగ్ జరుగుతున్న ఖమ్మం వరంగల్ నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గానికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థి పాలకూరి అశోక్ కుమార్ తన అనుచరులతో కలిసి అక్కడికి చేరుకుని కాంగ్రెస్ కార్యకర్తలపై ఓటర్లకు డబ్బులు పంచుతున్నారని ఆరోపణలు చేయగా, ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ఇండిపెండెంట్ పార్టీకి చెందిన పాలకూరి అశోక్ కుమార్ అనుచరుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుందని,అనంతరం డోకూరి గార్డెన్ ఫంక్షన్ హాల్ ఆవరణలో స్వతంత్ర



అభ్యర్థి పాలకూరి అశోక్ కుమార్ అనుచరులు వీడియో తీయగా పెనుగులాట సమయంలో అశోక్ కుమార్ కు చెందిన 2 మొబైల్ ఫోన్‌లలో ఒకటి పాడైపోగా మరొకటి ఫంక్షన్ హాల్ ఆవరణలో తప్పిపోయిందని ఆయన అన్నారు.అనంతరం నార్కెట్‌పల్లి పీఎస్ వద్దకు తన అనుచరులు వచ్చి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ పీఎస్ ఎదుట సుమారు 20 నిమిషాల పాటు ధర్నా చేశారని, ఈ విషయమై స్వతంత్ర అభ్యర్థి పాలకూరి అశోక్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నార్కెట్‌పల్లి టౌన్ అధ్యక్షుడు జెర్రిపోతుల భరత్ ఒకరిపై ఒకరు చర్యలు తీసుకోవాలని వేర్వేరుగా ఫిర్యాదులు చేసుకున్నారు. ఈ విషయం విచారణలో ఉందని,తదనుగుణంగా చర్యలు తీసుకుంటామని డి ఎస్ పి కె.శివ రామ్ రెడ్డి తెలిపారు.

## నార్కట్‌పల్లి పట్టభద్రుల పోలింగ్ 74శాతం నమోదు

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి :** నార్కట్ పల్లి మండలంలో సోమవారం నిర్వహించిన నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లా ల పట్టభధ్రుల ఉప ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగిందని సెక్టార్ అధికారి నార్కట్ పల్లి తహసీల్దార్ వెంకటేశ్వరరావు తెలిపారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సజావుగా జరిగినట్లు ఆయన తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ ను అమలు చేశారు. ఓటింగ్ గదిలోకి ఓటర్లు మొబైల్ ఫోన్లను గాని, పెన్నులను గాని, ఎటువంటి పరికరములను తీసుకెళ్లకుండా నార్కట్ పల్లి ఎస్ ఐ అంతి రెడ్డి కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు.

**అడిషనల్ ఎస్‌పి పరిశీలన**

నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల పట్టభధ్రుల ఉప ఎన్నికలు జరుగుతున్న సరళిని నల్లగొండ జిల్లా అడిష



నల్ ఎస్‌పి రాములు నాయక్ పరిశీలించారు. పోలింగ్ జరిగే సరళిని నార్కట్ పల్లి సిఐ నాగరాజు, ఎస్ఐ అంతి రెడ్డిలను అడిగి తెలుసుకున్నారు. ఏ ఒక్క ఓటర్ కూడా పోలింగ్ గది లోకి ఫోన్ లు, పెన్నులు, ఇతర వస్తువులను తీసుకుపోకుండా, కేంద్రంలోకి ప్రైవేశించే సమయంలోనే ఓటర్లను క్షుణ్ణంగా పరిశీలించి పంపించాలని సూచించారు.

## సైదులు కుటుంబానికి 10లక్షల ఎక్స్ గ్రేషియా అందించాలి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** పానగల్లు ఉదయ సముద్రం చెరువులో చేపలు పట్టేందుకు నల్లగొండ మండలం చందనపల్లి గ్రామానికి చెందిన సైదులు తీవ్రమైన గాలితో చెరువులో మునిగి మృతి చెందడం జరిగింది. మృతి చెందిన సైదులు కుటుంబానికి 10 లక్షల ఎక్స్‌గ్రెషియా ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉదయం నుండి పానగల్లు చెరువులో గల్లంతైన సైదులు మృతదేహం ఫైర్ సేఫ్టీ మరియు రెస్కి టీం తీవ్రంగా గాలించి మృతదేహాన్ని వెలికి తీశారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి మనోధైర్యం కలిగించడం జరిగింది. చందనపల్లి గ్రామంలో ఇండ్లు కూలిపోయాయని కరెంటు స్తంభాలు విరిగిపోయాయని చెట్లు అల్లతోటలు విరిగిపోయాయి



అని అపార నష్టం జరిగిందని తెలిపారు ప్రభుత్వం వ్యవసాయ అధికారులు నష్టాన్ని అంచనా వేసి ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వం అన్ని విధాలా సైదులు కుటుంబాన్ని ఆదుకోవాలని 10 లక్షల పరిహారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ప్రభావతి, కాంగ్రెస్ నాయకులు పెద్ది గోవర్ధన్ టిఆర్ఎస్ నాయకులు తదితరులు శ్రద్ధాంజలి ఘటించి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## మార్షల్ ఆర్ట్స్‌తో క్రమశిక్షణ



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ఈ నెల 26వ తేదీన స్థానిక డివికె రోడ్ లోని సందీప్ హైస్కూల్ లో కరాటే సమ్మర్ క్యాంపు శిక్షణలో భాగంగా షావోలిన్ షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే ఇండియా వారు నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు కరాటే ప్రదర్శనలు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి సాందీప్ హై స్కూల్ చైర్మన్ గానూతుల సత్యనారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అనంతరం ఆయన మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం వలన శారీరిక దృఢత్వం, మానసిక ఉల్లాసం ,ఆత్మవిశ్వాసం, మనోధైర్యం కలిగి ఉంటారని అన్నారు. అలాగే ఈ విద్యను 2020లో ఒలంపిక్స్‌లో చేర్చారని అన్నారు. వయసు బేధం లేకుండా ఈ విద్యను అభ్యసించాలని కోరారు. షావోలిన్ షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే ఇండియా ఫౌండర్ డైరెక్టర్ బ్లాక్ బెల్ట్ సెవెన్త్ డాన్ నాంపల్లి కనకారావు మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వలన క్రమశిక్షణ అలవడుతుందన్నారు. ఆరోగ్య అభివృద్ధి కలుగుతుందని అన్నారు. ఎవరి మీద ఆధారపడకుండా మార్షల్ ఆర్ట్స్ శిక్షణతో తమని తాము రక్షించుకునే విధంగా తయారవుతారని అన్నారు.

## ద్రోణాచారికి విశ్వకర్మ లెజెండ్రి అవార్డు



**ప్రజాపక్షం/వేములపల్లి :** మండల కేంద్రంలోని శంకర్ మెడికల్ నిర్వాహకులు బంధన కంటి ద్రోణాచారికి విశ్వకర్మ లెజెండ్రి అవార్డు వరించింది. హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కళా కేంద్రంలో ఈ నెల 26న విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ న్యూఢిల్లీ ఫౌండర్ అండ్ చైర్మన్ విశ్వనాధుల పుష్పగిరి ఈ అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వకర్మ సమాజంలో వివిధ రంగాలలో రాణిస్తున్న కళాకారులకు సాహితీకారులకు పురోహితులకు సంబంధించి 55 మందికి ఈ అవార్డులు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గాయత్రి పీఠాధిపతి కత్యనేంద్ర, యాదాద్రి ఆలయ స్తపాతి పద్మశ్రీ అవార్డు గ్రహీత ఆనంద వేలు చారి, తల్లోజు ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఎంఎల్‌సి ఎన్నికలు




**ప్రజాపక్షం/ శాలిగౌరారం :** శాలిగౌరారం మండలంలో ఎంఎల్‌సి ఎన్నికలలో 69.6 ఓటింగ్ నమోదయిందని సెక్టార్ ఆఫీసర్ ఎండి జమీల్ తెలిపారు. మండల పరిధిలోని 24 గ్రామ పంచాయతీల పరిధిలో 1807 గ్రాడ్యుయేట్స్ ఓటర్లకు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు పోలింగ్ బూతులను(576,577) ఏర్పాటు చేశారు. వీరిలో 1259 అభ్యర్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని ఎన్నికల సెక్టార్ అధికారి తెలిపారు.

## నేడు విద్యుత్ అంతరాయం

**ప్రజాపక్షం/ శాలిగౌరారం :** శాలిగౌరారం మండలంలో ఉన్న 132 కెవి సబ్‌స్టేషన్‌లో ట్రాన్స్కో డిపార్ట్మెంట్ వారు మరమ్మత్తులు చేయనున్న నేపథ్యంలో ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుండి 5 గంటల వరకు అన్ని గ్రామాల్లో విద్యుత్ కి అంతరాయం ఏర్పడుతుందని ఏఈ శ్రీధర్ తెలిపారు. విద్యుత్ అంతరాయంపై వినియోగ దారులు సహకరించగలరని అన్నారు.

# ప్రతీకార హత్య.. మిస్టరీని చేదించిన పోలీసులు

## వివరాలు వెల్లడించిన ఎస్‌పి రాహుల్ హెగ్డే



**ప్రజాపక్షం/ సూర్యాపేట(రూరల్) :** ప్రతీకారంతోనే నందికొండ వెంకన్న హత్య జరిగినట్లు జిల్లా ఎస్‌పి రాహుల్ హెగ్డే తెలిపారు. డాగ్ స్క్వాడ్, క్లూస్‌టీంతో కేసు మిస్టరీని త్వరితగతిన చేధించినట్లు ఆయన చెప్పారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అదనపు ఎస్‌పి నాగేశ్వర్‌రావుతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోఆయన మాట్లాడారు. ఈనెల 23న మండల పరిధిలోని  నుండి సూర్యాపేటకు మోటార్ సైకిల్‌పై వెళ్తున్న వెంకన్నను కిడ్నాప్‌కు గురికాగ కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వెంకన్న చెప్పులు, చేతి రుమాలు 65వ జాతీయ రహదారి రాజుగారితోట హోటల్ సమీపంలో పడి ఉండడంతో అనుమానంతో పక్కా కిడ్నాప్‌గా గుర్తించామన్నారు. మిస్సింగ్ కేసుగా నమోదు చేసుకున్న చేసుకున్న తాము మూడు టీంలు ఏర్పాటు చేసి డాగ్ స్క్వాడ్, క్లూస్‌టీంను రప్పించి కేసు మిస్టరీని చేధించామని చెప్పారు. 2022 సంవత్సరంలో మృతుడు నందికొండ వెంకన్న తన స్నేహితుడైన బెజవాడ శేఖర్‌కు మధ్య జరిగిన డబ్బుల వావిదంలో శేఖర్‌ను హత్య చేశారు. జైలు జీవితం గడిపి బెయిల్‌పై వచ్చిన వెంకన్న తన స్వస్థలమైన నల్లగొండ జిల్లా కట్టంగూరు మండలం గ్రామ రామచంద్రాపురంను వీడి సూర్యాపేట మండలంలోని గ్రామంలో తన పెద్దమ్మ ఇంట్లో నివాసం ఉంటున్నట్లు తెలిపారు. రాజశేఖర్ హత్యకు ప్రతికారంగా వెంకన్నను హత్య చేయాలని అతడి అన్న బెజవాడ రమేష్, వెంకన్నకు మరో స్నేహితుడైన ఖమ్మంపాటి సైదులు వెంకన్న ఎక్కడ ఉంటున్నాడో మొదట గుర్తించి రెక్కి నిర్వహించారు. వీరికి రాజశేఖర్ స్వంత బాబాయి బెజవాడ జానయ్య, మరో వ్యక్తి బోడ సతీష్ కుమార్, ఇస్లావత్ సురేష్‌లోను తమతో కలుపుకున్నారు. వెంకన్నను ఏలాగైన హత్య చేయాలని నిర్ణయించుకున్న వారు ఈనెల 23న తెల్లవారుజామున ఖమ్మంపాటి సైదులుకు చెందిన మహేంద్ర సుప్రో టిఎస్ 12 ఈసీ 6648 నెంబర్ గల వాహనంలో ఉదయం 6:45 గంటలకుకు క్రాస్ రోడ్డు వద్దకు చేరుకున్నారు. 8:15 గంటలకు వెంకన్న తన మోటార్ సైకిల్‌పై సూర్యాపేటకు బయలుదేరగా రాజుగారితోట హోటల్ సమీపంలో వెనుకనుండి ఢీకొట్టడంతో రోడ్డు పక్కన పడిపోయాడు. వెంటనే అతడిని వారి వాహనంలో ఎక్కించుకోని మోతె మండల శివారులో తీసుకెళ్లి మెడకు తాడుతో ఉరి వేసి హత్య చేసిన అనంతరం పెట్రోల్ పోసి తగులపెట్టినట్లు చెప్పారు. కేసును చేధించిన డిఎస్‌పి రవి, రూరల్ సిఐ వై సురేందర్ రెడ్డి, ఎస్‌ఐ బాలు నాయక్‌లను అభినందించారు.

# ప్రశాంతంగా ముగిసిన పోలింగ్



**ప్రజాపక్షం/నూతనకల్ :** నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిసిందని తహసీల్దార్, సెక్టార్ అధికారి శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 1335 మంది పట్టభద్రుల్లో పురుషులు 945, స్త్రీలు 390 మంది ఉన్నరాని తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 445 పోలింగ్ కేంద్రంలో 964 మంది ఓట్లు పోలయ్యాయని తెలిపారు. కాగా పురుషులు 700 మంది, స్త్రీలు 264 మంది  తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో మండల వ్యాప్తంగా 72.21శాతం పోలింగ్ నమోదైనట్లు చెప్పారు. పోలింగ్ కేంద్రం వద్ద ఏలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్‌ఐ జూకురు సైదులు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు.

# పిఎసిఎస్‌లో జీలుగ విత్తనాలు

**ప్రజాపక్షం/చివ్వేంల :** రైతులకు అవసరమైన జిలుగు విత్తనాలు మండల కేంద్రంలోని పిఎసిఎస్ కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని ఏఓ ఆశ కుమారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అవసరమైన రైతులకు 30కేజీల సంచి రూ. 1116రూపాయలు చెల్లించి తీసుకోవాలన్నారు. విత్తనాలు కావాల్సిన రైతులు తమ పట్టాబుక్, ఆధార్ కార్డు జీరాక్స్ ప్రతులు తీసుకోని రావాలని కోరారు.

# రెండు కార్లు ఢీ పలువురికి గాయాలు



**ప్రజాపక్షం/ చివ్వేంల :** అతి వేగంగా వస్తున్న రెండు కార్లు అదుపు తప్పి ఢీకొన్న సంఘటన మండలంలోని గుంపుల గ్రామం వద్ద రుద్ర విల్లాస్ సమీపంలో 65నెంబర్ జాతీయ రహదారిపై సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం విజయవాడ నుండి హైద్రాబాద్‌వైపుకు వెళ్తున్న రెండు కార్లు ఢీకొనడంతో కారులో ఉన్న వారికి స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఈ ప్రమాదంలో రెండు కార్లు దెబ్బతిన్నాయి. గాయాలైన వారిని చికిత్స కోసం సూర్యాపేట జనరల్ ఆసుపత్రికి తరలించారు.

# చివ్వేంలలో 71.33శాతం పోలింగ్

**ప్రజాపక్షం/ చివ్వేంల :** నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ మండలంలో 71.33 శాతం నమోదైనట్లు తహసీల్దార్ కృష్ణయ్య తెలిపారు. మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో 2522 మంది ఓటర్లకుగాను 1830 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తెలిపారు. 437 పోలింగ్ కేంద్రంలో 791 మంది, 438 పోలింగ్ కేంద్రంలో 512 మంది, 439 పోలింగ్ కేంద్రంలో 527 మంది పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకున్నారని చెప్పారు. జిల్లా ట్రైని ఎస్‌పి రాజేష్ మీనా పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఆయన వెంట ఎంపిడివో సంతోష్ కుమార్, ఎస్‌ఐ వెంకట్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 73.99 శాతం పోలింగ్



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** ఉమ్మడి నల్లగొండ,ఖమ్మం,వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికల పోలింగ్ నియోజకవర్గంలో సోమవారం ప్రశాంతంగా ముగిసింది.నియోజకవర్గంలో 18 పోలింగ్ కేంద్రాలలో ప్రిపరెన్షియల్ బ్యాలెట్ ఓటు సిస్టం ద్వారా ఓటింగ్ జరగింది.నియోజకవర్గంలో మొత్తం పురుష పట్టభద్రులు 8,975 మంది,మహిళా పట్టభద్రులు 4,185 మంది మొత్తం 13,160 మందికి గాను హుజూర్‌నగర్‌లో 7 నేరేడుచర్లలో 3, గరిడేపల్లిలో 3, మఠంపల్లిలో 2,చింతలపాలెం,మేళ్లచెర్వు,పాలకవీడు మండల కేంద్రాల్లో ఒక్కొక్క పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఆయా పోలింగ్ కేంద్రాలలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించడం జరిగింది.కాగా పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఆర్డీవో శ్రీనివాసులు, తహసీల్దార్ నాగార్జునరెడ్డిలు పరిశీలించారు.ఆయా పోలింగ్ కేంద్రాలలో పురుషులు 6727 మంది, మహిళలు 3010 మంది మొత్తం 9737 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు అధికారులు వెల్లడించారు. కాగా మొత్తం 73.99 శాతం పోలింగ్ నమోదు అయినట్లు అధికారులు తెలిపారు.

# గెలుపు తమదే!.. ఇరు పార్టీల ధీమా

**ప్రజాపక్షం/నందికొండ :** నందికొండ మున్సిపాలిటీ పరిధిలో సోమవారం ఉదయం 8గంటల నుండి  పోలింగ్ ప్రక్రియ ప్రారంభం అవ్వడంతో పట్టణంలోని పట్టబద్రులు  తమ ఓటు హక్కును వినియోగించుకోవటానికి పోలింగ్ బూత్  వద్ద కు చేరుకున్నారు.స్థానికంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంవద్ద ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అయితే ఇరు పార్టీలకు చెందిన నాయకులు ప్రత్యర్థులు ఎవరైనప్పటికీ గెలుపుమాత్రం తమదేనని ఎవరికి వారు ధీమాను వ్యక్తం చేశారు గతంలోతెలంగాణ రాష్ట్రానికి చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులే తనకు శ్రీరామరక్షగా ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు, తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ రాష్ట్రంగా తీర్చిదిద్ది అభివృద్ధి పథంలో నడిపించి న కేసీఆర్ ను చూసి పట్టభద్రులు తమ అభ్యర్థిని గెలిపిస్తున్నారని బిఆర్ఎస్ నాయకులు, నరేంద్ర మోదీ పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని,  మోదీ పాలనపై ప్రజలు ఎంతో విశ్వాసం చూపుతున్నారన్నారని అందుకే ఎక్కడకు వెళ్లినా బిజెపికి అనూహ్య ఆదరణ వస్తోందని బిజెపి నాయకులు ఇలా ఎవరికి వారు తమ ధీమాను వ్యక్తం చేశారు. నందికొండ మునిసిపాలిటీలో మొత్తం పట్టభద్రులు 733 ఉండగా పోలింగ్ ముగిసే సమయానికి  492 మంది  తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అయితే నందికొండ మున్సిపాలిటీ మొత్తంలో  పోలింగ్ ముగిసే సమయానికి పోలింగ్ శాతం అనేది  67.2 గా నమోదయింది.

# కోదాడలో ప్రశాంతంగా ఎన్నికల పోలింగ్

**ప్రజాపక్షం/కోదాడ :** కోదాడ డివిజన్ పరిధిలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా జరిగింది.డివిజన్‌లో మొత్తం 5 మండలాల్లో 22 పోలింగ్ కేంద్రాలు ఉండగా అందులో మొత్తం 12185 మంది ఓటర్లు ఉన్నారు. పురుషుల ఓట్లు 8120 కాగా మహిళలు 4065 ఓట్లు ఉన్నాయి. ఇందులో మొత్తం 8984 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పురుషులు 6070, మహిళలు 2914 మంది తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు ఓటర్లు ఉత్సాహం కనబరిచారు. పట్టణంలోని ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణ సిఐ రాము ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద 200  మీటర్ల పరిధితో కేంద్రాల వద్ద ఓటర్లు గుడికూడకుండా చర్యలు చేపట్టారు. పోలింగ్ కేంద్రాలకు సెల్‌ఫోన్లు అనుమతించకుండా కఠిన చర్యలు తీసుకున్నారు. పార్టీలకు చెందిన నాయకులు బయట ఓటర్లకు పోలింగ్ చిట్టీలను అందచేస్తూ తమ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని కోరారు.

# 75 ఏళ్ళ వయస్సులో ఓటు వేసిన దొడ్డ



**ప్రజాపక్షం/ కోదాడ(చిలుకూరు) :** సిపిఐ సీనియర్ నాయకులు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డ వెంకటయ్య 75 సంవత్సరాల వయస్సులో కూడా నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్‌లో సోమవారం తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 8 గంటలకే చిలుకూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 71వ పోలింగ్ బూత్‌లో మొదటి ఓటును వేశారు. వెంకటయ్య 1975లో కోదాడ పట్టణంలోని కెఆర్‌ఆర్ కళాశాలల్లో రెండవ బ్యాచ్ విద్యార్థిగా డిగ్రీ పూర్తి చేశారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఓటు వజ్రాయుధమన్నారు. పట్టభద్రులు ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పాటుపడే వారిని ఎన్నుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైన ఉందన్నారు.

# ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రజాస్వామ్యానికి నిదర్శనం



**ప్రజాపక్షం/సూర్యాపేట :** ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రజాస్వామ్యానికి నిదర్శనమని మాజీ మంత్రి, సూర్యాపేట ఎంఎల్‌ఎ గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన 457 పోలింగ్ బూత్‌లో ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రులు ప్రతి ఒక్కరు విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. తమ సమస్యలను ప్రతిభంబిస్తూ సమాజానికి ఉపయోగపడే వ్యక్తులను ఎన్నుకోవాలన్నారు. ఓటు వేయకపోవడం అంటే మనలను మనం నష్టపరుచుకోవడమే అన్నారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలి

ప్రజాపక్షం/మోత్కూర్ : రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలని ఆలేరు ఏడిఏ బి.వెంకటేశ్వర్లు ఎరువులు, పురుగు మందుల అమ్మకం దారులను హెచ్చరించారు. మంగళవారం మోత్కూరు, ఆత్మకూరు, అడ్డగూడూరు మండలాల ఎరువులు పురుగుమందుల అమ్మకదారులతో మోత్కూరు వ్యవసాయ శాఖ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏడిఏ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విత్తన డీలర్లు అందరూ తప్పనిసరిగా విత్తన అమ్మకపు రిజిస్టర్ మెయింటైన్ చేయలని అన్నారు. నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించాలని , ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని హెచ్చరించారు. అదేవిధంగా సూచించిన నమూనాలను ప్రకారమే విత్తన స్టాక్ రిజిస్టర్లను, రికార్డులను పొందుపరచవలసిందిగా విత్తన కొనుగోలుకు సంబంధించిన ఇన్వాయిసులను మెయింటైన్ చేయవలసిందిగా సూచించారు. నిబంధనలు కాదని, ఇష్టానుసారంగా వ్యవహరించినట్లయితే కేసులు నమోదు చేయాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవోలు స్వప్న మరియు అరుణ కుమారి విత్తన డీలర్లు పాల్గొన్నారు.



## రమాబాయి అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం



ప్రజాపక్షం/భువనగిరిరూరల్ : తల్లి రమాబాయి అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ నాగారం శంకర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగరం శంకర్ మాట్లాడుతూ రమాబాయి అంబేద్కర్ విదేశాలలో విద్యను ఆభ్యసిస్తున్నప్పుడు అంబేద్కర్‌కి అవసరమైన డబ్బులను సమకూర్చిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు బట్టు రామచంద్రయ్య, సురిపంగా శివలింగం, మేడి కోటేష్, బానోతు భాస్కర్, నాయక్, ఇటుకల దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి



ప్రజాపక్షం/భువనగిరిరూరల్ : పట్టణంలో ప్రిన్స్ చౌరస్తా కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో భారత దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోత్తంశెట్టి వెంకటేశ్వర్లు, పీసీసీ జనరల్ సెక్రెటరీ పోట్నక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, పిసిసి డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్ మాట్లాడుతూ దేశంలో స్వతంత్రం కోసం బ్రిటిష్ వారితో పోరాటం చేసిన వారిలో నెహ్రు ప్రప్రథముడన్నారు. ఈ సమావేశంలో సేవాదళ్ జనరల్ సెక్రెటరీ ఎండి వాజిద్, టౌన్ ప్రెసిడెంట్ దాకూర్ ప్రకాష్, సోమ రవీందర్ రెడ్డి, టౌన్ మహిళా అధ్యక్షురాలు స్వాతి, బిసి సెల్ అధ్యక్షులు కాలియా నారాజు, మైనార్టీ కోఆప్షన్ మెంబర్ ముల్తానుషా, డిసిసి జనరల్ సెక్రెటరీ ఎండి బజార్, జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి సాల్వే ఉపేందర్, రత్న రాజశేఖర్, కౌన్సిలర్‌లు ప్రదీప్, కరెంకొండ వెంకటేష్, పచ్చళ్ల జగన్, బెండ శ్రీకాంత్, జలీల్, సామల, రవీందర్ పాల్గొన్నారు.

## ఇల వైకుంఠం స్వర్ణగిరి..

ప్రజాపక్షం/యాదాద్రి భువనగిరి : యాదాద్రి తిరుమల మానేపల్లి హిల్స్ పై కొలువై ఉన్న స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వరుని దర్శనం అత్యంత పుణ్యఫలమని బుల్లితెర ప్రముఖ నటుడు ప్రదీప్ అన్నారు.సోమవారం ఆయన స్వర్ణగిరీశుని దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈసంధర్భంగా నటుడు ప్రదీప్ మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని కి అతి చేరువలో ఉన్న స్వర్ణగిరీశుడిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు.తెలంగాణ రాష్ట్రం లో అత్యద్భుతంగా నిర్మించిన యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం చిర కాలంలోనే అత్యంత పేరొందిందని చెప్పారు. స్వర్ణగిరీశుని దర్శనం తో తిరుమల శ్రీ వేంకటేశ్వరుని దర్శించిన అనుభూతి కలిగిందని పేర్కొన్నారు.స్వర్ణగిరీశుని కటాక్షం తో అందరూ బాగుండాలని కోరుకుంటున్నానని చెప్పారు.

## కామ్రేడ్ రాములు మృతి పట్ల సంతాపం



ప్రజాపక్షం/భువనగిరిరూరల్ : భువనగిరి మండల సిపిఐ కార్యదర్శి కామ్రేడ్ ముదిగొండ రాములు మృతికి సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ, మండల కమిటీ తరపున సంతాపాన్ని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ తెలిపారు. సోమవారం బస్వాపురంలో కామ్రేడ్ రాములు భౌతిక కాయానికి సిపిఎం తరుపున పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కామ్రేడ్ రాములు మృతి కష్టజీవులకు కార్మికులకు ప్రజాతంత్ర వాదులకు ప్రజా ఉద్యమాలకు తీరని లోటని అన్నారు. వామపక్షా ఐక్యతకు కృషి చేశాడని వారి అకాల మృతి ప్రజా ఉద్యమాలకు తీరనిలోటని వారి ఆశయ సాధన కోసం వామపక్షవాదులు కృషి చేయవలసిన అవసరం ఉందని తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శివర్గ సభ్యులు అన్నంపట్ల కృష్ణ , మండల కమిటీ సభ్యులు రాసాల వెంకటేశం , శాఖ కార్యదర్శి నరాల చంద్రయ్య , సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంతం



ప్రజాపక్షం/మోటకొండూరు : మోటకొండూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని తహసిల్దారు శాంతిలాల్ తెలిపారు. ఈ ఎన్నికలలో మొత్తం 1054 ఓటర్లు ఉండగా అందులో 828 ఓట్లు పోలయ్యాయని, పురుషుల ఓట్లు 689 ఉండగా 536, స్త్రీలు 365 ఉండగా 292 ఓట్లు పోలయ్యాయని తహసిల్దార్ శాంతిలాల్ తెలిపారు.

## చౌటుప్పల్‌లో 3031మంది ఓటు వినియోగించుకున్న పట్టభద్రులు

ప్రజాపక్షం/చౌటుప్పల్ : ఖమ్మంనల్లగొండవరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు సోమవారం జరిగిన పోలింగ్ చౌటుప్పల్ లో ప్రశాంతంగా ముగిసింది. ఈ ఉప ఎన్నికల్లో మొత్తం 52మంది అభ్యర్థులు పోటీలో ఉండగా వామపక్షాలు బలపరిచిన కాంగ్రెస్ తరపున తీన్మార్ మల్లన్న,బిఆర్ఎస్ తరపున ఏనుగుల రాకేష్ రెడ్డి, బిజెపి తరపున ప్రేమేందర్‌రెడ్డి ప్రధానంగా బరిలో నిలిచారు. ఈ ఎన్నికల్లో చౌటుప్పల్ మండలం,మునిసిపాలిటీ పరిధిలో 3854 ఓట్లు ఉన్నాయి. చౌటుప్పల్ చిన్నకొండూర్ రోడ్డులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 3 పోలింగ్ కేంద్రాలను, బిసి కాలనిలోని ప్రాథమిక పాఠశాలలో 2 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.సాయంత్రం పోలింగ్ ముగిసే సమయానికి అయిదు పోలింగ్ కేంద్రాల్లో 3031(78.64శాతం) మంది పట్టభద్రులు ఓటును వినియోగించుకున్నట్లు చౌటుప్పల్ తహశీల్దార్ హరికృష్ణ తెలిపారు. ఈ ఎన్నికలు ప్రాధాన్యత ఓటు పద్దతి అయినందున ఈవిఎంలు వాడకపోవడంతో బ్యాలెట్ పద్ధతిలో పోలింగ్ జరిగింది. ఓటర్లు పోలింగ్ కేంద్రాల్లో అధికారులు ఇచ్చిన పెన్నుతో ప్రాధాన్యత ఓటును వేశారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఎడమ చేతి చూపుడు వేలుకు సిరా చుక్కను వేసినందు వల్ల ఆ ఎన్నికల్లో ఎడమ చేతి మధ్య వేలుకు సిరా చుక్కను వేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో నోటాకు ఓటు వేసే అవకాశం లేదు. చిన్నకొండూర్ రోడ్డులో ట్రాఫిక్ రద్దీ కొనసాగింది.ఈ రోడ్డు వెంట ప్రయాణించే వాహనదారులు,ప్రజలు ఇబ్బంది పడ్డారు.ఉప ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చౌటుప్పల్ ఎసిపి పటోళ్ళ మధుసూదన్ రెడ్డి పర్యవేక్షణలో సిఐ ఆశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు చేపట్టారు. చౌటుప్పల్ పట్టణంతో పాటు రూరల్ ప్రాంతాల్లో మద్యం దుకాణాలను బంద్ చేశారు. పోలింగ్ ముగిసే వరకు పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు. జూన్ 5న ఓట్లను లెక్కింపు చేస్తారు.

## గాలివానకు కూలిన కోళ్లఫారం




ప్రజాపక్షం/చౌటుప్పల్ : ఈదురు గాలులతో ఆదివారం కురిసిన వానకు చెట్లు విరిగిపోయాయి.కోళ్ళ ఫారాలు కూలిపోయాయి.చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో గాలి వాన బీభత్సం సృష్టించింది. చౌటుప్పల్ మునిసిపల్ పరిధిలోని లింగారెడ్డిగూడెంతో పాటు పట్టణ కేంద్రంలోని ముత్యాల భూపాల్‌రెడ్డి అనే రైతు కోళ్ళ ఫారం రెకులు విరిగి పడ్డాయి. అందులో ఉన్న సుమారు 200 కోళ్ళు చనిపోయాయి. గాలి వాన వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారు. జాతీయ రహదారికి ఇరువైపుల హరితహారంలో నాటిన చెట్లు విరిగి రోడ్డుకు అడ్డంగా పడ్డాయి. వాహనదారులు ఇబ్బంది పడ్డారు. జిఎంఆర్ టోల్ ప్లాజా సిబ్బంది వాటిని తొలగించారు. ఆరెగూడెం గ్రామ పరిధిలోని ఓ టింబర్ డిపో ప్రహరి గోడ కూలిపోయింది.గాలి వాన వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు రాజకీయ నాయకులు డిమాండ్ చేశారు.

## ఓటు వేసిన సిఎం సిపిఆర్ఓ



ప్రజాపక్షం/తుర్కపల్లి : మండల కేంద్రానికి చెందిన సిఎం సిపిఆర్ఓ బోరెడ్డి అయోధ్య రెడ్డి సోమవారం నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో భాగంగా తుర్కపల్లి మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తన గ్రాడ్యుయేట్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రులు ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని, బావిభారత సమాజానికి భాగస్వామ్యం కావాలని సూచించారు. ఆయన వెంట స్థానికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## రామన్నపేటలో 77.05 శాతం పోలింగ్



ప్రజాపక్షం/ రామన్నపేట : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం జరిగిన వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ 77.05శాతం నమోదు జరిగింది. ఓటు వేయడానికి మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాలకు చెందిన పట్టభద్రులు, ఉద్యోగస్తులు, మహిళలు, యువకులు పట్టణాల నుంచి వచ్చి తమ ఓటు హక్కును ఉదయం నుంచి పోలింగ్ కేంద్రాలకు వచ్చి ప్రశాంతంగా వినియోగించుకున్నారు.

## మాజీ ఎమ్మెల్యే ఓటింగ్ సరళి పరిశీలన



ప్రజాపక్షం/ రామన్నపేట : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్ సరళిని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి, నాయకులు బొక్క మాధవరెడ్డి, కంభంపాటి శ్రీనివాస్, అమీర్, పోతరాజు సాయికుమార్, సాల్వేరు అశోక్, రేఖా యాదయ్య, ఏజాజ్ తదితరులు పాల్గొన్నారు.

# చండూరు రెవెన్యూ డివిజన్‌లో 74.24 శాతం పోలింగ్

**ప్రజాపక్షం/చండూరు :** వరంగల్ ,ఖమ్మం నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో చండూరు రెవిన్యూ డివిజన్‌లోని ఐదు మండలాల్లో 74.24 శాతం పోలింగ్ నమోదు అయ్యినట్లు ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి, చండూరు ఆర్డీఓ సుబ్రహ్మణ్యం తెలిపారు. రెవిన్యూ డివిజన్ పరిధిలో ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ ప్రశాంత వాతావరణంలో ఓటింగ్ ముగినట్లు ఆయన తెలిపారు. డివిజన్ పరిధిలో ఉన్న చండూరు , మునుగోడు, మర్రిగూడెం, నాంపల్లి, గట్టుప్పల్ ఐదు మండలాలలో 5397మంది పురుషులు, 2900 మంది మహిళ ఓట్లర్లతో కలిపి మొత్తం 8,297మంది పట్టభద్రుల ఓట్లు ఉండగా అందులో 6,160మంది ఓటర్లు సోమవారం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. చండూరు మండలంలో 2,472 ఓట్లకు గాను 1802 మంది ఓటు హక్కును వినియోగించుకోవడంతో 72.89శాతం , మునుగోడు మండలంలో 2,432 మంది ఓట్లకు గాను 1778మంది తో 73.10శాతం, మర్రిగూడెం మండలంలో 1384మంది ఓట్లకు గాను 1052 మంది ఓటర్లతో ఓటర్లతో 76.01 శాతం, నాంపల్లి మండలంలో 1287 మంది ఓటర్లకు గాను 967మంది ఓటర్లతో 75.14శాతం , గట్టుప్పల్‌లో 722 మంది ఓట్లకు గాను 561 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో 77.70శాతం పోలింగ్ నమోదైనట్లు ఆయన తెలిపారు. ఓటింగ్ ముగిసిన అనంతరం పోలింగ్ బాక్సలను నల్లగొండ జిల్లా కేంద్రంలోని అలిశెట్టి దుప్పలపల్లిలో ఉన్న స్ట్రాంగ్ రూం కు తరలించడం జరిగిందని మునుగోడు ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి సుబ్రహ్మణ్యం తెలిపారు. పోలింగ్ ప్రక్రియను చండూరు తహసీల్ధార్ దశరథ, డిటి దీపక్, చండూరు సర్కిల్ సిఐ వెంకటయ్య, చండూరు ఎస్ఐ సురేష్ కుమార్ దగ్గరుండి పర్యవేక్షించారు.



# చిట్యాలలో 76 శాతం పోలింగ్

**ప్రజాపక్షం/చిట్యాల :** నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నిక నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలో ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 8గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరిగిన పోలింగ్‌లో 76శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాగణంలో ఏర్పాటు చేసిన మూడు పోలింగ్ కేంద్రాలలో 3025 మంది పట్టభద్రుల ఓటర్లకు గాను 2326 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం దంపతులు నకిరేకల్‌లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటింగ్ సజావుగా జరిగేలా ఎస్ఐ సైదాబాబు పటిష్టమైన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు.

## ఎంఎల్‌సి ఓటింగ్ పరిశీలన



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్‌లో జరిగిన వరంగల్, ఖమ్మం, నల్గొండ ఎంఎల్‌సి ఉప ఎన్నిక ఓటింగ్ సరళిని నల్గొండ జిల్లా రెవెన్యూ విభాగం అడిషనల్ కలెక్టర్ జే. శ్రీనివాస్ పరిశీలించారు. ఓటింగ్‌లో ఏ విధమైన సమస్యలు ఉన్నాయా అని ఎస్‌వో విజయ్‌కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. అధికారులు అంతా సమన్వయంతో పనిచేసి ఎంఎల్‌సి పోలింగ్ ప్రశాంతగా ముగిసెటట్లు చూడాలని అన్నారు. ఆయన వెంట ఆర్డీవో శ్రీరాములు, తహశీల్దార్ అనురాధ, ఆర్ఐ శ్యామ్ సుందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పోలింగ్



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** కొండమల్లేపల్లిలో వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభధ్రుల ఉప ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. మొత్తం 1156 ఓట్లకు గాను 836 ఓట్లు నమోదు అయ్యాయి. ఓటింగ్ నమోదు శాతాన్ని దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డిలతో కలిసి చర్చించారు. పోలింగ్‌లో పట్టభద్రులు పాల్గొనేందుకు కార్యకర్తలందరూ సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఈ ఎంఎల్‌సి ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయం అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## పోలింగ్ మెటీరియల్ స్ట్రాంగ్ రూమ్‌లో అప్పగించాలి



**ప్రజాపక్షం/యాదాద్రి :** పోలింగ్ మెటీరియల్ బందోబస్తు మధ్య జాగ్రత్తగా నల్లగొండ స్ట్రాంగ్ రూమ్‌లో అప్పగించాలని జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే సూచించారు. సోమవారం సాయంత్రం ఆయన వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల నియోజక వర్గ ఉప ఎన్నిక పోలింగ్ పురస్కరించుకొని రాయగిరిలోని విద్యాజ్యోతి హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన రిసెప్షన్ సెంటర్‌ను డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేశ్ చంద్రతో కలిసి సందర్శించారు. పోలింగ్ కేంద్రాల నుండి వచ్చే పోలింగ్ బాక్సులు, పోలింగ్ మెటీరియల్ జాగ్రత్తగా పరిశీలించి తీసుకొని తిరిగి అనంతరం వాటిని పూర్తి బందోబస్తు మధ్య జాగ్రత్తగా నల్లగొండ లోని ఎఎంసి గోదాము స్ట్రాగ్ రూములో అప్పగించాలని భువనగిరి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ఆర్‌డిఓ అమరేందర్‌కు సూచించారు.

## బీబీనగర్‌లో పోలింగ్ ప్రశాంతం

**ప్రజాపక్షం/బీబీనగర్ :** ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో భాగంగా సోమవారం నిర్వహించిన ఎన్నికల్లో మండలం మొత్తం 1954 మంది పట్టభద్రులకు గాను 1574 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నట్లు తహసిల్దార్ ఎం శ్రీధర్ తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా భువనగిరి రూరల్ సీఐ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై రమేష్ పర్యవేక్షణలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఓటర్లు పోలింగ్ సమయం ముగిసే వరకు క్యూ లైన్లో నిల్చున్న వారికి 6 గంటల వరకు ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించారు దీనితో మొత్తం 80.50% పోలింగ్ జరిగినట్లు ఆయన తెలిపారు.

## టిఎస్‌వైఎ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మస్తాన్

**ప్రజాపక్షం/శాలిగౌరారం :** తెలంగాణ రాష్ట్ర స్టూడెంట్ యూత్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నల్లగొండ జిల్లా, శాలిగౌరారం మండల పరిధిలోని పెర్కకొండారం గ్రామానికి చెందిన దేవరకొండ మస్తాన్‌ను నియమించినట్లు టిఎస్‌వైఎ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు రింగు రాంబాబు తెలిపారు. అదేవిధంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులుగా శాలిగౌరారం మండలం బాలిశెట్టిగూడెం గ్రామానికి చెందిన తాటిపాముల నర్సింహా, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జిగా బొబ్బిలి జానీ యాదవ్, నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి గా మాచర్ల వెంకన్నను నియమించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఇరుగు నరేందర్ ,మొల్గురి వీరస్వామి , దేవరకొండ సైదులు,లోకేష్ ,నవీన్ పాల్గొన్నారు.

## మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్ పరిధిలో 64.58 శాతం పోలింగ్

**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్ పరిధిలోని మిర్యాలగూడ, నాగార్జునసాగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో సోమవారం జరిగిన ఎన్నికల్లో 64.58శాతం పోలింగ్ జరిగింది. ఉదయం 8గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా సాయంత్రం 4గంటల వరకు 24,320 మంది ఓటర్లకు 15,706 మంది ఓటు వేయగా 64.58శాతం పోలింగ్ నమోదైంది. కాగా పోలింగ్ సరళిని జిల్లా అదనపు కలెక్టర్ టి.పూర్ణచందర్‌రావు పరిశీలించారు. బకల్‌వాడి ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ హరిబాబు, శ్రీనివాస్‌శర్మ, మున్సిపల్ కమీషనర్ యూసుఫ్, ఎస్ఐలు మోహన్ బాబు, శ్రీనునాయక్‌లు ఉన్నారు.

## డిండిలో పట్టభద్రుల పోలింగ్ 67.95శాతం

**ప్రజాపక్షం/డిండి :** డిండి మండలంలో పట్టభద్రుల ఎంఎల్‌సి ఉప ఎన్నికలు సోమవారం డిండి మోడల్ స్కూల్, కళాశాలలో రెండు పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 8 గంటల నుండి ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 4 గంటల వరకు కొనసాగింది. రెండు పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 1432 మంది ఓటర్లకు గాను 973 ఓట్లు పోలయి, పోలింగ్ నమోదు అయినట్లు తహశీల్దార్ తిరుపతయ్య తెలిపారు. పోలింగ్ సరళిని పోలీస్‌శాఖ, రెవెన్యూ శాఖ ఎలాంటి అవాంఛనీయ సంఘనలు జరగకుండా ప్రశాంతంగా నిర్వహించారు.

## ఎంఎల్‌సి ఉపఎన్నిక పోలింగ్ పరిశీలన



**ప్రజాపక్షం/చందంపేట :** నల్గొండ జిల్లా చందంపేట మండలం ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో భాగంగా మండల కేంద్రంలో పిసిసి సభ్యులు, పిఏసిఎస్ చైర్మన్ జాల నర్సింహారెడ్డి మండల పరిధిలోని యూపిఎస్ ఉన్నత పాఠశాలలో ఓటు వేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పట్టభద్రులందరూ ఓటును వినియోగించుకోవాలని కోరుతూ ఓటింగ్ సరళిని పర్యవేక్షించారు. వారి వెంట ఎంపిపి పార్వతి, జెడ్పిటిసి బుజ్జి, మండల అధ్యక్షులు బద్య, మల్లయ్య, సాధిక్, సత్తిరెడ్డి, మున్నయ్య, నాగేశ్వర్‌రావు, కిషన్, శ్రీధర్, గిరి తదితరులు ఉన్నారు.

## కరెంట్ స్తంభాలను పునరుద్ధరించాలి



**ప్రజాపక్షం/చందంపేట :** నల్గొండ జిల్లా చందంపేట మండలంలో ఆదివారం కురిసిన భారీ వర్షానికి మండల కేంద్రంలోని చిత్రియాల గ్రామాంలో ఈదురుగాలులకు కరెంట్ స్ధంబాలు నెలకొరిగి విద్యుత్ అంతరాయం కలిగింది. రైతులు చదును చేసుకునే సమయం కావడంతో కరెంటు స్ధంబాలు కూలిపోవడం తో రైతులు ఆందోళన చెందుతున్నారు. త్వరిత గతిన విద్యుత్ అధికారులు స్పందించి కూలీన స్ధంబాలను మరమత్తులు చేసి రైతులు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## మునుగోడులో 73.11 శాతం పోలింగ్

**ప్రజాపక్షం /మునుగోడు :** నల్లగొండ, ఖమ్మం, వరంగల్ స్ధానాల పట్టభద్రుల ఉప ఎన్నిక పోలింగ్ సోమవారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు మండలంలో మొత్తం పట్టభద్రులు 2432 ఓట్లు ఉన్నాయి. అందులో పురుషులు 1576 మహిళలు 856 గాను రెండు బూతులను ఏర్పాటు చేసి ఎన్నికలను నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎలాంటి సంఘటనలు జరగకుండా స్ధానిక ఎస్సై సిహెచ్ వెంకటేశ్వర్లు పోలీస్ బందోబస్తు నడుమ ఎన్నిక నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం దంపతులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్న కైలాష్ నేత తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల్లో పురుషులు 973 మహిళలు 805 మొత్తంగా 1778 పట్టబద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండల వ్యాప్తంగా 73.11 శాతం పోలింగ్ జరిగినట్లు మండల ఎన్నికల అధికారి తాసిల్దార్ నరేందర్ తెలిపారు.

## ఎన్‌టిఆర్ జయంతి సందర్భంగా ఘనంగా స్వరాభిషేకం



**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** ఈనెల 28న ఎన్‌టీఆర్ జయంతిని పురస్కరించుకోని మిర్యాలగూడ కళావేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన సినీ స్వరాభిషేకం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళావేదిక గాయని గాయకులు ఎన్‌టీఆర్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ మునీర్ అసాఅలిఖాన్ మాట్లాడుతూ ఎన్‌టీఆర్‌జయంతి సందర్భంగా సీని నీరాజనం అర్పించడం ఇదే మొదటిసారని, ఇంతకుముందు ఎవరూ నిర్వహించలేదన్నారు. అనంతరం డాక్టరేట్ పొందిన మునీర్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టీడీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మచ్చ సైదులు, సాంకేతిక విభాగం అధ్యక్షుడు రావిరాల నరేందర్, నిర్వాహకులు జకినాలపల్లి శ్రీనివాసచారి, గాయకులు బుర్రి వెంకటేశ్వర్లు, అబ్రహం, సరస్వతి, మురళి, కిషన్‌రావు, మౌనిక, సరిత, రజిత, పరమేశ్వరి, సుజాత, సత్యనారాయణ, శ్రీనివాస్, సైదాచారి పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటెత్తిన పోచంపల్లి పట్టభద్రులు

### 84.23 పోలింగ్ శాతం నమోదు

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** హోరాహోరీగా నిన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోచంపల్లి పట్టభద్రులు ఓటు వేసేందుకు ఉత్సాహంతో పోటెత్తారు. మండల వ్యాప్తంగా 1966 మంది పట్టభద్రుల ఓట్లకు గాను 1656 మంది ఓట్లు వేయటంతో 84.23 పోలింగ్ శాతం నమోదయింది. పురుషుల ఓట్లు 1129కి గాను 956 ఓట్లు పోలయ్యి 84.67శాతం, మహిళల ఓట్లు 837కి గాను 700 ఓట్లు పోలయ్యి 83.63 శాతం నమోదయింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేంద్రంలో ఏర్పాటు చేసిన 423, 424 రెండు బూత్ లకు ఉ.గం.8లకే ఓట్లు వేసేందుకు పట్టభద్రులు బారులు తీరారు. 52 మంది అభ్యర్థుల పోలింగ్ బ్యాలెట్ చాలా పెద్దగా ఉండటంతో పోలింగ్ ప్రక్రియ ఉదయం నెమ్మదిగా సాగింది. పోటెత్తిన ఓటర్లను గమనించిన అధికారులు వెంటనే రెండు బూతులలో రెండేసి చొప్పున కంపార్ట్మెంట్లను అదనంగా ఏర్పాటు చేసి పోలింగ్ ప్రక్రియను వేగవంతం చేశారు. ఉదయం 10 గంటలకు పోలింగ్ శాతం 12.30,గం.12 లకు 29.45శాతం,గం.2లకు 55 శాతం నమోదయ్యి ఆ తర్వాత వేగం పుంజుకుని పోలింగ్ సమయం గం.4లకు ముగిసేసరికి 73.75 శాతం నమోదయింది. నిబంధనల ప్రకారం పోలింగ్ అధికారులు సరిగ్గా నాలుగు గంటలకు ఓటర్ల ప్రవేశాన్ని ఆపివేశారు. అప్పటికే క్యూ లైన్ లో ఉన్న ఓటర్లకు అవకాశం ఇవ్వగా ఎన్నికల ప్రక్రియ దాదాపు 5.45 లకు ముగిసింది. ఎన్నికల సగం సమయం ముగిసిన తర్వాత ఓటింగ్ 10 శాతం పెరిగింది. ఈఎన్నికల్లో పురుషులు మహిళలు పోటాపోటీగా ఒక శాతం తేడాతో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ ప్రక్రియ పూర్తికాగానే పోస్ట్ పోల్ ప్రక్రియను పూర్తి చేసి పోలింగ్ అధికారులు బ్యాలెట్ బాక్స్ లకు సీల్ వేసి చౌటుప్పల్ కేంద్రానికి తరలించారు. ఎన్నికల సమయంలో ఇంటెలిజెన్స్ అడిషనల్ డీసీపీ రాజు, చౌటుప్పల్ సిఐ రాములు పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఎన్నికల సరళిని పరిశీలించారు. స్థానిక తాహసీల్దారు శ్రీకాంత్ రెడ్డి, ఆర్ఐ వెంకట్ రెడ్డి లు ఎన్నికల సమయంలో ఎప్పటికప్పుడు ఎన్నికల పరిస్థితిని సమీక్షించారు. ఎస్సై భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్‌లు, ప్రత్యేక పోర్స్ శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకున్నారు. ఇక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎన్నికలు విజయవంతంగా ముగిశాయి. సెక్టోరియల్ అధికారి ఎజాస్ ఖాన్, ఇంటెలిజెన్స్ స్పెషల్ బ్రాంచ్ పోలీస్ వెంకట్ రెడ్డి, ఎఎస్ఐలు సైదిరెడ్డి,శంకర్ రెడ్డి,రెవెన్యూ,ప్రాథమిక ఆరోగ్య శాఖ, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఎన్నికల్లో తమ విధులు నిర్వహించారు. కాగా ప్రస్తుత ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే శేఖర్ రెడ్డిలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ బూతులలో ఎన్నికల సరళిని పరిశీలించారు.




## ఓటు హక్కు వినియోగించుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు

**ప్రజాపక్షం/బీబీనగర్ :** బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి సోమవారం జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ఆయన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన పోలింగ్‌లో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా ఎంపీపీ ఎరుకల సుధాకర్ గౌడ్, జడ్పిటిసి గోలి ప్రణీతా పింగల్ రెడ్డి, ఎంపీటీసీలు పంజాల రామాంజనేయులు గౌడ్, గోలి నరేందర్ రెడ్డి, టమ్ టమ్ భార్గవ్‌లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించాలని అధికార పార్టీ అభ్యర్థి ప్రశ్నించే గొంతుగా తీర్మాలన్న గెలుపు ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, జిల్లా నాయకులు పోతోల్ల శ్యామ్ గౌడ్, మాజీ జెడ్పిటిసి సంధిగారి బసవయ్య, నాయకులు గూడూరు నిఖిల్ రెడ్డి, బద్దం వాసుదేవరెడ్డి, పంజాల శ్రీనివాస్ గౌడ్, ఉప్పలంచి శ్రీకాంత్, టంటం జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ లెజెండ్రీ అవార్డు పొందిన సోము




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ హైదరాబాద్ ఎనిమిదో వార్షికోత్సవం పురస్కరించుకొని తెలంగాణ ,ఆంధ్రప్రదేశ్ , బిహార్,గుజరాత్, మహారాష్ట్ర సంబంధించి విశ్వకర్మ లెజెండ్రీ అవార్డ్స్ ను 2024 గాను 46 మంది కి అందజేశారు. నల్లగొండ జిల్లాలోని నార్కట్‌పల్లికి చెందిన శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ వ్యవస్థాపకులు సోమయ్యకు ఈనెల 26వ ఆదివారం రాత్రి హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం నందు జాతీయ బీసీ కమిషన్ అధ్యక్షులు తల్లోజు ఆచారి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు విశ్వనాథుల పుష్పగిరి తదితరులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా సమాజ శ్రేయస్సుకు తమవంతు బాధ్యతగా నిర్వహిస్తున్న వివిధ సేవా కార్యక్రమాలను గుర్తించి విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ విశ్వకర్మ లెజెండ్ అవార్డ్స్ ఇవ్వడం పట్ల యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. లెజెండ్రీ అవార్డు పొందిన శుభ సందర్భంగా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం కార్యవర్గం అయ్యప్ప సేవా సంస్థ కార్యవర్గ సభ్యులు విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ కార్యవర్గ సభ్యులు వర్షం ప్రకటించారు.

## పట్టభద్రుల ఎన్నికలో 77.18 శాతం పోలింగ్

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) :** నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో 77.18 శాతం పోలింగ్ అయినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే, ఆత్మకూరు మండల కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ ఎంఎల్ఎ దంపతులు



**ప్రజాపక్షం/తిరుమలగిరి :** నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్‌లో తిరుమలగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో మాజీ ఎంఎల్ఎ గాదరి కిషోర్ కుమార్, ఆయన సతీమణి గాదరి కమలలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మినేని స్రవంతి సతీష్ కుమార్, దూపాటి రవీందర్, కల్లెట్లపల్లి శోభన్ బాబు, యాకోబు తదితరులు ఉన్నారు.

## నియోజకవర్గ వ్యాప్తంగా 73.17 శాతం పోలింగ్ నమోదు

**ప్రజాపక్షం/దేవరకొండ :** నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎంఎల్‌సి ఉప ఎన్నికల్లో భాగంగా సోమవారం దేవరకొండ నియోజకవర్గ వ్యాప్తంగా 73.17 శాతం పోలింగ్ నమోదు అయినట్లు దేవరకొండ ఆర్డీవో శ్రీరాములు తెలిపారు. చందంపేట మండలంలో 75.54 శాతం, చింతపల్లి మండలంలో 80.16 శాతం, దేవరకొండ మండలంలో 73.99 శాతం, గుండ్లపల్లి (డిండి)లో 67.95 శాతం, కొండమల్లేపల్లిలో 72.15 శాతం, నేరేడుగొమ్ము మండలంలో 69.80 శాతం, పిఏపల్లి మండలంలో 73.90 శాతం, గుడిపల్లి మండలంలో 76.83 శాతం పోలింగ్ నమోదు అయిందని మొత్తం నియోజకవర్గ వ్యాప్తంగా 73.17 శాతం పోలింగ్ నమోదు అయినట్లు ఆయన తెలిపారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న నేతలు






**ప్రజాపక్షం/దేవరకొండ :** పట్టభద్రుల ఎంఎల్‌సి ఉప ఎన్నికల సందర్భంగా సోమవారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో దేవరకొండ ఎంఎల్ఎ నేనావత్ బాలునాయక్ తన ఓటును వినియోగించుకున్నారు. అదే విధంగా పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంఎల్ఎ రమావత్ రవీంద్రకుమార్, డిండి ఎంపిపి మాధవరం సునితలు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసిన ప్రముఖులు





**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** నల్లగొండ, ఖమ్మం,వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సోమవారం పట్టణంలోని బకల్‌వాడి పాఠశాలలో మాజీ జడ్పీసీఈవో సీడీ.రవికుమార్, నాగార్జున డిగ్రీ కళాశాలలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థ, సంగారెడ్డి జిల్లా కొండాపూర్ ఎంపీడీవో గార్లపాటి జ్యోతిలక్ష్మీ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

**ప్రజాపక్షం/చింతపాలెం :** మండల కేంద్రంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా ముగిసింది. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో మొత్తం 791 ఓట్లకు గాను పురుషులు 451, మహిళలు 147 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు అధికారులు తెలిపారు.

## మండలంలో 75 శాతం పోలింగ్

**ప్రజాపక్షం/నాంపల్లి :** ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల ఉప ఎన్నికలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని స్థానిక జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో మొత్తం 1287 ఓట్లకు గాను 967 ఓట్లు పోయ్యాయి. మొత్తం 75 శాతం ఓటింగ్ నమోదు అయిందని ఎన్నికల అధికారి, తహశీల్దార్ దేవాసింగ్ తెలిపారు. పోలింగ్ కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో భద్రత ఏర్పాట్లు చేశారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న మనోహర్‌రెడ్డి




**ప్రజాపక్షం/డిండి :** బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్‌రెడ్డి సోమవారం జరిగిన ఎంఎల్‌సి ఉప ఎన్నికల్లో మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆయన వెంట ఆయన సతీమని తో పాటు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వానం నరేందర్‌రెడ్డి, ఎంపిటిసి రాధిక, మాజీ సర్పంచ్ మౌనిక తదితరులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలో జరుగుతున్న పోలింగ్ సరళిని ఎంఎల్ఎ బాలునాయక్, మాజీ ఎంఎల్ఎ రవీంద్రకుమార్‌లు పరిశీలించారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న జడ్‌పిటిసి దంపతులు



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్ :** ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం,వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా సోమవారం జరిగిన పోలింగ్‌లో భాగంగా పట్టణంలోని విజయ విద్యా మందిర్ ఉన్నత పాఠశాలలో 497 బూత్ నందు జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి సతీమణి కొప్పుల స్వాతితో కలసి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## పట్టభద్రుల ఓటు వేసిన టిఎస్‌టిసిఎఫ్‌సి మాజీ చైర్మన్

**ప్రజాపక్షం/చండూరు :** నల్లగొండ ,ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా రాష్ట్ర కల్లుగీత కార్పోరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్, ఆయన సతీమణి చండూరు మాజీ ఎంపిపి పల్లె కళ్యాణితో కలిసి సోమవారం చండూరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న ఆదిరెడ్డి



**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ :** నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎన్నికల నేపథ్యంలో సిపిఐ సీనియర్ నేత మల్లేపల్లి ఆదిరెడ్డి, సతీమణి గిరిజ పట్టణంలోని బోయవాడ పాఠశాలలో ఓటర్లతో కలిసి లైన్‌లో నిలుచుండి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.